31 YEARS
www.prajadarbar.net
ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
PRAJADARBAR TELUGU DAILY
Editor : G.VENU GOPAL SHARMA
www.prajadarbar.net
Telangana - 01 Jul 2025 - Page 9

## పదవీ విరమణ పొందిన

# పోలీసు అధికారులను సత్కరించిన సీపీ సుధీర్ బాబు

**పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది**

**రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్**

మల్కాజిగిరి, జూన్ 30, (ప్రజాదర్బార్): రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అధికారులను సోమవారం రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ ఘనంగా సన్మానిం చారు. వీరిలో సివిల్ ఇన్స్పెక్టర్లు ఎస్. గోపా ల్, జవహర్ నగర్ ట్రాఫిక్ పీస్, పి.మోహన్ రెడ్డి (వీఆర్ఎస్) నేరెడ్మెట్ పీస్, సి.యాదవ రెడ్డి, చౌటుప్పల్ పీఎస్, టి.మహేందర్, ఘట్ కేసర్ పీఎస్, బి.వి.కే.రాజు, ఆఫీస్ సూపరెం డెంట్, అంబర్ పేట ఆర్మ్ హెడ్ క్వార్టర్ నుండి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు (5 గురు) మహమ్మద్ గఫూర్, రఫీ అహమ్మద్, కిషన్ లాల్, సుబ్బయ్య, రామాంజనేయులు, ధోబీ నస్రీన్ బేగం, శ్రీనివాస్, ఏఎస్ఐ ఉప్పల్ ట్రాఫిక్, వీర భద్రారెడ్డి, ఏఎస్ఐ చర్లపల్లి, యాదగిరి రెడ్డి, కానిస్టేబుల్ భువనగిరి సీసీ ఎస్ లను సన్మానించారు.




**పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడుకున్నది: రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్**

ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు, మాట్లాడుతూ..,పోలీసు ఉద్యోగం ఎన్నో సవా ళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, ఎంతో కాలం పాటు పోలీసు శాఖలో సమర్థ వంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవ లు అందించారని వారిని ఆయన అభినం దించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటిం చాలని ఆయన సూచించారు. వారికి రావా ల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని సీపీ, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి, సీఏఓ అకౌంట్స్ సుగుణ, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్.భద్రారెడ్డి, కృష్ణారెడ్డి, పోలీస్ కో ఆప రేటివ్ సొసైటీ ట్రెజరర్ కె.బాలరాజ్, డైరెక్టర్స్ సంగి వలరాజు, టేకుల రవీందర్ రెడ్డి, బి. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండలో 14 మంది పోలీస్ అధికారులకు వీడ్కోలు సవాళ్లతో కూడిన సేవలకు సిపి ప్రశంస





నేరేడ్‌మెట్, రాచకొండ కమిషనరేట్ జూన్ 30 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించిన 14 మంది పోలీస్ అధికారులను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఘనంగా సత్కరించారు. రాచకొండ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ...పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలను అందించినందుకు పదవీ విరమణ పొందిన అధికారులను అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సీపీ సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.

**సన్మానం పొందిన అధికారులు:**

సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. గోపాల్ (జవహర్ నగర్ ట్రాఫిక్ పీఎస్), పి. మోహన్ రెడ్డి (వీఆర్ఎస్ – నేరేడ్‌మెట్ పీఎస్), సి. యాదవ రెడ్డి (చౌటుప్పల్ పీఎస్), టి. మహేందర్ (ఘట్‌కేసర్ పీఎస్), బి.వి.కె. రాజు (ఆఫీస్ సూపరింటెండెంట్, అంబర్‌పేట్ ఆర్మ్‌డ్ హెడ్ క్వార్టర్), అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మహమ్మద్ గఫూర్, రఫీ అహ్మద్, కిషన్ లాల్, సుబ్బయ్య, రామాంజనేయులు, ధోబీ నస్రీన్ బేగం, శ్రీనివాస్ (ఏఎస్ఐ, ఉప్పల్ ట్రాఫిక్), వీరభద్ర రెడ్డి (ఏఎస్ఐ, చర్లపల్లి), యాదగిరి రెడ్డి (కానిస్టేబుల్, భువనగిరి సీసీఎస్) ఉన్నారు.ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రవీందర్ రెడ్డి, సీఏఓ అకౌంట్స్ శ్రీమతి సుగుణ, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. భద్రారెడ్డి, కృష్ణా రెడ్డి, పోలీస్ కో–ఆపరేటివ్ సొసైటీ ట్రెజరర్ కె. బాలరాజ్, డైరెక్టర్లు సంగి వలరాజు, టేకుల రవీందర్ రెడ్డి, బి. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు 24 న్యూస్
తెలుగు డిజిటల్ దినపత్రిక

# పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

## రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్



నేరేడ్మెట్, 30 జూన్ (టీజీ24): రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సివిల్ సన్ ఇన్స్పెక్టర్లు ఎస్. గోపాల్, జవహర్నగర్ ట్రాఫిక్ పీస్, పి. మోహన్ రెడ్డి (వి ఆర్ ఎస్) నేరేడ్మెట్ పీస్, సి. యాదవ రెడ్డి, చౌటుప్పల్ పీఎస్, టి. మహేందర్, ఘటకేసర్ పీఎస్, బి.వి. కే. రాజు, ఆఫీస్ సూపరెండెంట్, అంబర్ పేట ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ నుండి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు (5) మహమ్మద్ గఫూర్, రఫీ అహమ్మద్, కిషన్ లాల్, సుబ్బయ్య, రామాంజనేయులు, ధోబీ నస్రీన్ బేగం, శ్రీనివాస్, ఏ ఎస్ ఐ ఉప్పల్ ట్రాఫిక్, వీర భద్రా రెడ్డి, ఏ ఎస్ ఐ చర్లపల్లి, యాదగిరి రెడ్డి, కానిస్టేబుల్ భువనగిరి సీసీఎస్ లకు సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి, సి ఏ ఓ అకౌంట్స్ సుగుణ, సి ఏ ఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ ట్రెజరర్ కె, బాలరాజ్, డైరెక్టర్స్ సంగి వలరాజు, టేకుల రవీందర్ రెడ్డి, బి. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.